'స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి'

గువ్వల బాలరాజుతో బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, ఆగస్టు 4 : రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం వెల్దండ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, కొండల్‌యాదవ్, జోగు రవికుమార్ ఆయనను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకరంగా కలిసి వారితో గువ్వల కాసేపు ముచ్చటించారు. గ్రామాల్లో అందరూ కలిసికట్టుగా ప ని చేసి మళ్లీ బీఆర్ఎస్ పార్టీని బలపరుచుకుందామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే దాక ప్రజల తరపున పోరాడుదామని పూర్కొన్నారు. ఈ సందర్భంగా గువ్వలను వారు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కోడేరు, ఆగస్టు 4 : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ విషయంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఈనెల 7న కొల్లాపూర్ పట్టణంలో ఎస్సీ 59 కులాల నాయకులతోపాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి నిర్వహించే విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి అన్నారు. కోడేరులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా ఎస్సీల అభ్యున్నతికోసం ఎమ్మార్పీఎస్‌ను స్థాపించారని ఎస్సీల న్యాయమైన వాటా జరుగాలంటే ఎస్సీ వర్గీకరణ ద్వారానే సాధ్యపడుతుందని ఆశగా ఎన్నో ఉద్యమాలను చేపట్టడం జరిగిందన్నారు. కావున కొల్లాపూర్ నియోజకవర్గంలోని 7మండలాల నుంచి మాదిగలు మాదిగ ఉపకులాల నాయకులు వివిధ పార్టీల నాయకులు విదిగా హాజరై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తు ర్యాలీలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు మిద్దె కృష్ణయ్య, నాయకులు అగ్రస్వామి, నాయకులు చామంతిరాజు, మేడిమాకుల శేఖర్, బొట్టు వెంకటస్వామి, సైదులు ఆదిసోమనాథ్ పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు భూమి చేస్తున్న నాయకులు

చారకొండ, ఆగస్టు 4 : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలను ఆదర్శంగా తీసుకోని, వారి అడుగుజాడలో నడవాలని మాదిగ సంఘం నేత పల్లె వెంకటయ్య అన్నారు. ఆదివారం మండలంలోని చంద్రాయన్‌పల్లిలో జ్యోతిరావ్‌పూలే, సావిత్రిబాయిపూలే విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసి వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామన్నారు.

కార్యక్రమంలో సంఘం నాయకులు రామస్వామి, ఎర్రరామకృష్ణ, రఘువరన్, వెంకటేశ్, పెద్దయ్య, గెల్వయ్య, సురేశ్, సాంబయ్యగౌడ్, పర్వతాలు, నారయ్య, రమేశ్, వెంకటయ్య, శేఖర్, శంకర్, లింగయ్య పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

తిమ్మాజిపేట, ఆగస్టు 4 : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో మాదిగ యువత ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పలువురు నాయకులు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ పోరాటం వల్లే ఏబీసీడీ వర్గీకరణ సాకారానికి అడుగు పడిందన్నారు. సమావేశంలో వెంకటేశ్, శివ, బాలరాజు, టైగర్ జంగయ్య, విజయ్‌కుమార్, పరమేశ్, శ్రీను, బహద్దూర్ శ్రీనివాస్, సురేందర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమ్ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మన్ననూర్ చెక్‌పోస్టు వద్ద
భారీగా ట్రాఫిక్ జామ్

అమ్రాబాద్ మన్ననూర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

అమ్రాబాద్, ఆగస్టు 4 : అమ్రాబాద్ టైగర్ రిజర్వులో ప్లాస్టిక్ నిషేధం విధించడంతో మండలంలోని మన్ననూర్ చెక్‌పోస్టు వద్ద ప్లాస్టిక్ చెకింగ్ నేపథ్యంలో ఆదివారం ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్న సందర్భంగా ప్రకృతి దృశ్యాల సందర్శన, శ్రీశైల మల్లన్న దర్శనానికి వచ్చే సందర్శకులను మన్ననూర్ చెక్‌పోస్టు వద్ద అటవీ అధికారులు ప్లాస్టిక్ చెకింగ్ నిర్వహిస్తున్న సమయంలో చెక్‌పోస్టు నుంచి మూలమలుపు కింది వరకు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అదేవిధంగా ప్రాజెక్టు గేట్లను వీక్షించే సందర్శకులతో దోమలపెంట నుంచి ప్రాజెక్టు వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పూర్తిస్థాయిలో మొత్తం పది కిలోమీటర్ల మేర ట్రాఫిక్ ఆగిపోయి కేవలం 50 కిలోమీటర్ల ప్రయాణానికి 5 నుంచి 6 గంటల సమయం పడుతుందని చాలా మంది సందర్శకులు తీవ్ర ఇ బ్బందులు పడి వెనుదిరిగి పోతున్నారని సందర్శకులు పేర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అట వీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, ఎఫ్‌డీవో రామూర్తి, అ దనపు డివిజన్ సిబ్బందితో మన్ననూర్, దుర్వాసల చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు, ప్లాస్టిక్ ప్రిస్కింగ్ నిర్వహించారు. శ్రీశైలం వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అధికారులకు సహకరించినందుకు ఈ సందర్భంగా అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో సుశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

స్పష్టత లేని జాబ్ క్యాలెండర్

తిమ్మాజిపేట, ఆగస్టు 4 : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో స్పష్టత లేదని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి నిశ్వంత్, కోశాధికారి శ్రీశైలం ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయనేది తెలుపకుండా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం సరికాదన్నారు. తమిళనాడు,ఒడిస్సాలో శాఖల వారీగా ఖాళీలను తెలుపుతూ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా విడుదల చేసి చేతులు దులుపుకొన్నదని మండిపడ్డారు.

నేటి నుంచి 'స్వచ్ఛదనం- పచ్చదనం'

కొల్లాపూర్, ఆగస్టు 4 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని సోమవారం కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రమ్య, కమిషనర్ శ్రీనివాసన్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు వార్డుల వారీగా ప్రత్యేకాధికారులను నియమించినట్లు పేర్కొన్నారు.

నేడు డీఎల్ఐ పనులు పునఃప్రారంభం

వంగూరు, ఆగస్టు 4 : మండలంలోని సర్వారెడ్డిపల్లి సమీపంలో డీఎల్ఐ టన్నెల్ పనులను పునఃప్రారంభించేందుకు సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరవుతున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పండిత్‌రావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. పోల్కంపల్లిలో నిర్వహించే 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

అచ్చంపేటరూరల్, ఆగస్టు 4: భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిమోన్ తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఏర్పా టు చేసిన ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తమ మౌలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘం 21వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు హరిశ్చంద్ర, సూర్యం, నిరంజన్, సాంబశివరావు, సూర్యనారాయణ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరణ

విరాళాలు సేకరిస్తున్న పర్వతాలు

కొల్లాపూర్, ఆగస్టు 4 : కేరళ రాష్ట్రం వయనాడులోని వరద బాధితుల కోసం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ఆధ్వర్యంలో ఆదివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో విరాళాలు సేకరించారు. వరద కారణంగా రాష్ట్రంలో 300 మందికి పైగా మరణించారని వేలాది మంది నిరాశ్రయులుగా మారారని, వయనాడు ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ, నాయకులు బాలపీరు, సురేందర్, రాముడు, రాజు, బాలు నాయక్ ఉన్నారు.

విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 4 : శ్రావణమాసం సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో వివాహ శుభకార్యాలు, విహార యాత్రలకు ముందస్తు అడ్వాన్స్ లేకుండా సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఇవ్వడం జరుగుతుందని డిపో మేనేజర్ యాదయ్య ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 9959226288, 7382864291 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడే మండల సర్వసభ్య సమావేశం

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 4 : జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కోటేశ్వర్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, అధికారులు నివేదికలతో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

ఎంఈవోకు సన్మానం

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 4 : కల్వకుర్తి పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో ఆదివారం కల్వకుర్తి ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌నాయక్‌ను టీఎస్ యూటీఎఫ్ నాయకుడు నెహ్రూ ప్రసాద్ ఆధ్వర్యంలో సత్కరించారు. కల్వకుర్తి ఎంఈవోగా శంకర్‌నాయక్ బదిలీపై రాగా అతడికి పూలమాల వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రామలింగం, రాధాకృష్ణ, ఎల్లయ్యగౌడ్, పరశురాముడు, వెంకటేశ్వరగౌడ్, నరేశ్, వెంకటయ్య, మల్లికార్జున్, జంగయ్య ఉన్నారు.

ఎంఈవోను సత్కరిస్తున్న నాయకులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- వైద్యాధికారి శివశంకర్

నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న వైద్యాధికారి శివశంకర్

లింగాల, ఆగస్టు 4 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని వైద్యాధికారి శివశంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆయా కాలనీల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శివశంకర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, నీటి నిల్వ ఉన్న పాత్రలు, కుళాయిలలో ఉన్న మురుగు నీరు ఉంటే లార్వా పెరిగి మలేరియా, టైఫాయిడ్, డెంగీ తదితర రోగాలు వస్తాయన్నారు. నిల్వ ఉన్న నీటిని, మురుగు కాల్వలను శుభ్రం చేసుకుంటే రోగాలు దూరమవుతాయని పేర్కొన్నారు. మురుగు కాల్వల వెంట, నిల్వ ఉన్న నీటిలో బ్లిచింగ్ ఫౌండర్ చల్లారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రశాంత్, అనిల్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలంలో భక్తుల సందడి

ప్రధానాలయంలో దర్శనానికి బారులుదీరిన భక్తులు

శ్రీశైలం, ఆగస్టు 4 : శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సందడి నెలకొన్నది. వారాంతపు సెలవులతోపాటు శ్రీశైలం రిజర్వాయిర్ గేట్లు తెరవడంతో పర్యాటకుల తాకిడి ఎక్కువయ్యింది. అదేవిధంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన యాత్రికులతో క్షేత్ర పురవీధులు కిటకిటలాడుతున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తులకు సర్వదర్శనాలు కల్పించినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని స్వామివారి గర్భాలయ అభిషేకాలు, స్పర్శదర్శనాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు. శీఘ్ర, అతి శీఘ్ర దర్శనాలకు సుమారు 3 గంటల సమయం పట్టగా ఉచిత దర్శనానికి 6 గంటల సమయం పడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఆలయ దర్శనార్థం వస్తున్న భక్తులు కూడా దేవస్థాన సిబ్బందితో సహకరించాలని ఈవో పెద్దిరాజు కోరారు. కాగా రాత్రివేళలో వచ్చిన యాత్రికులకు కనీస వసతి సదుపాయాలు కూడా అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్రఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

స్తంభించిన ట్రాఫిక్

ఆదివారం అమావాస్య కావడంతో దర్శనానంతరం ఒక్కసారిగా యాత్రికులు తిరుగు ప్రయాణాలు చెయ్యడం వల్ల ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. శ్రీశైలం నుంచి దోమలపెంట చేరుకోవడానికి 5 గంటల సమయం పట్టిందని వాహనదారులు చెబుతున్నారు.

చెదురుపల్లి రహదారికి బీటీ

చెదురుపల్లి గ్రామ సమీప రహదారికి బీటీ వేసిన దృశ్యం

వెల్దండ, ఆగస్టు 4 : వెల్దండ మండలం నుంచి చెదురుపల్లి గ్రామం మీదుగా చారకొండ వెళ్లే రహదారికి బీటీ వేయకపోవడంతో వాహనదారులకు నరకప్రాయంగా మారింది. దీంతో గతనెలలో నమస్తే తెలంగాణలో 'కంకర వేశారు.. బీటీ మరిచారు' అనే శీర్షిక ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి బీటీ వేయిస్తామన్న మాట నిలబెట్టుకున్నారు. కొన్ని నెలలుగా కంకర తెలి ఉన్న రహదారికి బీటీ వేశారు. కల్వర్టులకు మరమ్మతులు చేశారు. ఇప్పటికైనా బీటీ వేసి రోడ్డు పనులను పూర్తి చేసినందుకు ఆనందంగా ఉందని బీఆర్ఎస్ నాయకుడు పోలె అశోక్‌తోపాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రక్తదాన శిబిరం విజయవంతం

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఉప్పల వెంకటేశ్

కల్వకుర్తి, ఆగస్టు 4 : ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం విజయవంతమైంది. రక్తదాన శిబిరాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ప్రారంభించాడు. రక్తదాన శిబిరంలో 50 మంది రక్తాన్ని దానం చేశారు. రక్తం దానం చేసిన దాతలను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అభినందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీధర్, బీఆర్ఎస్‌వీ నాయకులు గణేశ్, సురేశ్, ఉప్పల మిత్ర మండలి సభ్యులు, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే

ఫ్రెండ్‌షిప్ డే నిర్వహించుకుంటున్న విద్యార్థులు

అచ్చంపేటటౌన్, ఆగస్టు 4 : పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్‌లో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బాండ్‌లను చేతులకు ధరించి ఆనందోత్సాహంతో సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లవ్ జిహాద్‌తో హింస పెరుగుతోంది


సమావేశంలో మాట్లాడుతున్న భజరంగ్‌దళ్ కార్యకర్తలు

కొల్లాపూర్, ఆగస్టు 4 : లవ్ జిహాద్‌తో హింస పెరుగుతోందని భజరంగ్‌దళ్ పాలమూరు విభాగ్ సంయోజక్ సురేశ్ ఆరోపించారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణంలోని మాధవ స్వామి ఆలయంలో భజరంగ్‌దళ్ ముఖ్యకార్యకర్తల సమావేశం భజరంగ్‌దళ్ నాయకుడు పురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందు ధర్మ గొప్పతనం గురించి ప్రతి హిందువుకు వివరించి ధర్మప్రచారం చేయాలన్నారు. ఆలయాల్లో సాంప్రదాయం గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 4 : కల్వకుర్తి పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ ఇబ్రహీం ఆదివారం కోరారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు హాజరవుతారని మండల పట్టణ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరింపజేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తా

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

చెక్కు అందజేస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, ఆగస్టు 4 : పేద ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్‌కు చెందిన నేనావత్ తారాసింగ్ పేరిట ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.16వేల సీఎం సహాయ నిధి చెక్కును ఆయన బాధితుడికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగులునాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, సతీశ్, సుమన్‌నాయక్, గురువయ్య, శ్రీను, గణేశ్ పాల్గొన్నారు.

మోడల్ కళాశాల వసతి గృహంలో తనిఖీలు

వసతి గృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాసాచారి

వెల్దండ, ఆగస్టు 4 : వెల్దండ మోడల్ పాఠశాల వసతి గృహాన్ని మోడల్ స్కూల్ రాష్ట్ర అదనపు డైరెక్టర్ శ్రీనివాసాచారి, డీఈవో గోవిందురాజులు ఆదివారం తనిఖీ చేశారు. శనివారం వసతి గృహంలో విద్యార్థినులు పురుగుల భోజనం వద్దంటూ నిరసన తెలిపిన విషయాన్ని తెలుసుకున్న అధికారులు వసతి గృహం వద్దకు చేరుకొని భోజనంలో పురుగుల వచ్చిన విషయాన్ని ఘటనపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. మోడల్ కళాశాల, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ పుష్పలత, స్రవంతితో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

ఐతోల్‌లో హెల్త్ క్యాంపు

తాడూరు, ఆగస్టు 4 : మండలంలోని ఐతోల్‌లో జేజే హాస్పిటల్, క్రియోగా తపోవన సేవా ఆశ్రమం ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మండలంలోని పాపగల్, సిర్సవాడ, భలాన్‌పల్లి, గోవిందాయిపల్లి, ఎట్టిదర్పల్లి, అంతారం, నాగుదేవ్‌పల్లి, ఆకునెల్లికుదురు, మేడిపూర్, లచ్చిరాంతండా నుంచి వందలాది మందికి వైద్య చికిత్సలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందించినట్లు హాస్పిటల్ డైరెక్టర్ జయంత్ రెడ్డి, జయరాంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, లక్మారెడ్డి, మాధవరెడ్డి, అనంతరాములుగౌడ్, అఖిల్‌రెడ్డి, రాంకిషన్‌జీ తోపాటు గ్రామస్తుడు హరికృష్ణ ఉన్నారు.

పోస్టర్ విడుదల

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 4 : కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామంలో ఆదివారం ఎస్‌యూసీఐ పార్టీ వ్యవస్థాపకుడు శిబ్దాష్‌ఘోష్ వర్ధంతి సభకు సంబంధించిన పోస్టర్‌ను సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ శిబ్దాష్‌ఘోష్ వర్ధంతి సభను ఆగస్టు 11న హైదరాబాద్‌లోని లక్డీకాపూల్ సామ్రాట్ హాల్‌లో నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కృష్ణ, మధు, సత్యనారాయణ, శివ తదితరులు ఉన్నారు.

గొర్రెలు చోరీ

బిజినేపల్లి, ఆగస్టు 4 : మండలంలోని మహదేవునిపేటలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గొర్రెలను ఎత్తుకెళ్లారు. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన శ్రీశైలం, బీరయ్య, తిరుపతయ్య, కర్రెన్న గ్రామశివారులో గొర్రెలను నిలుపగా, 14 గొర్రెలను గుర్తు తెలియని వారు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

అచ్చంపేటరూరల్, ఆగస్టు 4 : అనుమానాస్పదంగా ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకున్నది. అచ్చంపేట ఎస్సై రాములు కథనం మేరకు మండలంలోని డొక్కుతండాలో ఎం.లక్ష్మణ్(37) కొంతకాలంగా మద్యం తాగుతున్నాడని భార్యాభర్తలు తరచూ గొడవలు పడేవారు. ఆదివారం కూడా గొడవ జరిగింది. మద్యాన్ని మానివేయాలని భార్య సునిత, బావమరిది రమేశ్ పలు మార్లు హెచ్చరించినా ఫలితం లేకపోయింది. మద్యం తాగి ఆహారం తినడం లేదని మద్యం మత్తులోనే అనుమానాస్పదంగా చనిపోయినట్లు పలువురు వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు అందజేత

కొల్లాపూర్, ఆగస్టు 4 : తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సందు రమేశ్ అక్కున చేర్చుకొని అండగా నిలిచారు. ఆదివారం కొల్లాపూర్ మండలంలోని నార్లాపూర్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించా రు. సంవత్సరం కిందట తల్లిని, పది రోజుల కిందట తండ్రిని కోల్పోయి ముగ్గురు ఆడపిల్లల జీవితం దుర్భరంగా మారింది. దీంతో విషయం తెలుసుకున్న రమేశ్ అనాథలుగా మారిన వారికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామన్నారు. తక్షణ అవసరాల నిమిత్తం రూ.10వేల నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ధనంజయ్ గౌడ్, నాయకులు మహేశ్, శివకృష్ణ,